తిలక్ బొమ్మరాజు

కవిత్వం



# TADEKA

**Thilak Bommaraju**

*Collection of poems*

First Edition: January, 2019

*Publication*
**Prajna Prachuranalu**
Hyderabad
Phone: 09849171890
Email: thilak.bommaraju@gmail.com

*Copies available at*
**Visalandhra Publishing House**
Vijayawada and its branches in Andhra Pradesh
**Navachetana Publishing House**
Hyderabad and its branches in Telangana
**Navodaya Book House**
Kachiguda, Hyderabad
ebook: www.kinige.com

*Cover Design*
**Srujan**

***Book Layout***
**Akshara Creators**
AG-2, 'A' Block, Mathrusri Apartments
Hyderguda, Hyderabad-029. Phone:040-23244088

*Printed at*

**₹100.**

# లోపలి అరల్లో...


| | | | |
|---|---|---|---|
| | మనసు మాట - నిశీధి | ... | 6 |
| | కవిత్వంలో నా మాట - తిలక్ | ... | 12 |
| 1. | పిల్లలూ-దీపాలూ | ... | 15 |
| 2. | వో ప్రేమ | ... | 17 |
| 3. | ప్రాపంచిక నిశ్శబ్దం | ... | 19 |
| 4. | స్పర్శ నియమం | ... | 20 |
| 5. | వో నిర్ణీత కక్ష్యలోకి | ... | 21 |
| 6. | It Contains.... | ... | 22 |
| 7. | నువ్వు | ... | 24 |
| 8. | నిగూఢత | ... | 26 |
| 9. | వొక జ్ఞాపకం | ... | 27 |
| 10. | మొదటి వర్షం | ... | 28 |
| 11. | కొంత ప్రేమై కురిసినప్పుడు | ... | 29 |
| 12. | వొక స్వేచ్ఛ | ... | 31 |
| 13. | మట్టినూక | ... | 33 |
| 14. | స్వప్నం | ... | 35 |
| 15. | స్నేహపు విరమణ | ... | 37 |
| 16. | గుండె అలమరాల్లో చెక్కిన మట్టి సంతకం | ... | 39 |
| 17. | It's not a poem | ... | 40 |
| 18. | సగం మెతుకు | ... | 41 |
| 19. | క్షణికం | ... | 43 |
| 20. | కొత్తవాన | ... | 45 |
| 21. | జీవించే కవిత్వమైపో | ... | 46 |
| 22. | వాన గాయం | ... | 47 |
| 23. | సావధాన మార్పులు | ... | 48 |
| 24. | Great Immortal Souls | ... | 49 |
| 25. | దేహమొక నిశ్శబ్ద దీవి | ... | 50 |
| 26. | Damn It! Still Immature | ... | 52 |
| 27. | My Day | ... | 53 |
| 28. | వృద్ధ యంత్రం | ... | 54 |
| 29. | అసమృద్ధి | ... | 55 |
| 30. | తాత్విక దిగంతం | ... | 56 |
| 31. | అనిశ్చిత పూర్ణత్వం | ... | 57 |
| 32. | అస్తిత్వ వ్యూహ | ... | 58 |
| 33. | స్వల్పమే అయినా | ... | 59 |
| 34. | నింపాదిగా | ... | 60 |
| 35. | జీవావేశం | ... | 61 |

| | | | |
|---|---|---|---|
| 36. | Adios అనబడు వీడ్కోలు | ... | 62 |
| 37. | తడుస్తున్న తశ్వీర్ | ... | 63 |
| 38. | నిశ్శబ్దం | ... | 64 |
| 39. | జూన్ పన్నెండు | ... | 65 |
| 40. | మనసు బతుకు | ... | 67 |
| 41. | వాడో బైరాగి... | ... | 69 |
| 42. | చెరువు | ... | 71 |
| 43. | వ్యవధి | ... | 73 |
| 44. | వుద్విగ్న శృతి | ... | 74 |
| 45. | నువ్వేనా | ... | 76 |
| 46. | వొక గీతం | ... | 78 |
| 47. | నూనుగు పూలు | ... | 80 |
| 48. | కిటికీలోంచి | ... | 81 |
| 49. | రంగుల గబ్బిలం | ... | 83 |
| 50. | మన బొమ్మ | ... | 85 |
| 51. | భగవాన్ జానే | ... | 87 |
| 52. | ఎన్నాళ్లిలా... | ... | 89 |
| 53. | అసమాపకం | ... | 90 |
| 54. | మృదు కాంక్ష | ... | 91 |
| 55. | మునుపెప్పుడో యిలా కూడా | ... | 93 |
| 56. | సముద్రం | ... | 95 |
| 57. | విశ్వాశ్రువు | ... | 97 |
| 58. | వొక అనుభూతి | ... | 98 |
| 59. | నువ్వుగా... | ... | 100 |
| 60. | వుపస్థము | ... | 101 |
| 61. | నీటి రంగు | ... | 102 |
| 62. | మట్టి స్పర్శ... | ... | 103 |
| 63. | దగ్ధత | ... | 104 |
| 64. | తను | ... | 106 |
| 65. | యెసరు | ... | 107 |
| 66. | మంచునది | ... | 108 |
| 67. | Synchronise | ... | 109 |
| 68. | స్తబ్దతా సముద్ర | ... | 111 |
| 69. | స్థిరమా... | ... | 112 |
| 70. | సాలీడు తెరలో చిక్కిన గతుల్ | ... | 113 |
| 71. | నిశ్శబ్దం | ... | 114 |
| 72. | స్వప్నలిపి | ... | 116 |
| 73. | తప్త నీడ | ... | 117 |
| 74. | వునికి | ... | 118 |
| 75. | I told you... It happens | ... | 119 |

# పిల్లలూ-దీపాలూ

పిల్లలు వదిలి వెళ్లిన యిళ్ల గురించీ
దీపాల గురించీ యేమని రాస్తాం
ఖాళి పిచ్చుక గూళ్లను చూసి వుండగలమా
యెప్పుడో వస్తారు మన జీవితాల్లోకి చెప్పకుండానే
చెప్పకుండానే వదలి వెళ్లిపోతారు
అమ్మ వెలిగించిన దీపాల చుట్టూ చేరి ఆడుకోవడమూ
మోచేతులూ మోకాళ్లకూ పాముకున్న సున్నాన్నీ
అందంగా చూపిస్తారు మనకు

పిల్లలు అలానే వుండిపోవాలనీ
ఆ స్థితిలోనే మనకోసం స్తంభించాలనీ
యెవ్వరం కోరుకోము
వాళ్లు వున్నన్నాళ్లు మనసు పెదాలు నవ్వుతాయి
అవును కదిలే దీపస్థంభాలు కదూ పిల్లలు

నక్షత్రాలనూ మంచు దివ్వెలనూ లెక్కపెట్టలేం
చూస్తూ వుండిపోవాలంతే
కాంతివదనాలు నిండిన సముద్రపు కుర్చీలలో నుండి
వస్తారుగా యీ పిల్లలు
శీతాకాలపు గాలుల్లో గుండెలపై పరచుకునే వెచ్చని తివాచీ
వారి అరచేతులు

# కొంత ప్రేమ కురిసినప్పుడు

ఆ రెక్కలూడిన రాత్రినీ
ఆనల్లరంగు పక్షినీ యింకా యెన్ని రోజులు ప్రేమించాలో
ప్రతిరోజూ తను రావడం
వుదయాన్నే వెళ్లిపోవడం
యీ గతుకుల సమయాల్లో యింతకన్నా యేమ్ కావాలి
కంచంలో పోసుకున్న జావ నోట్లోకి తను అందించడం సిగ్గేం కాదు
సముద్రానికి నిశ్శబ్దానందించిన శూన్యంకంటే
గీరగా సాగుతున్న గీతమొకటి మా మధ్యన తలుపు తీసుకొస్తూ
వుందా కన్నీళ్లకు అర్థం
యిన్నాళ్లుగా వ్యర్థం...
ఆడే కూకోకపోతే ఆ మొక్కలేసిన నేల సదున్చేయొచ్చుగా
హా...
వో వర్షానంతర రోజు వేసిన కనకాంబరం తనకోసం
యెర్రగా మెరుస్తున్న నక్షత్రం
వెలసిన యీ చేతుల్లో వాడని తాపత్రయం యిప్పుడు
పొడిపొడిగా పేర్వాలని ఆ సమాధి దగ్గర

అలా వెలుతురు కాసేపు మసలి పోయాక వొక నీడను వెతుక్కుంటాము
నువ్వు నేను

# స్నేహపు విరమణ

రేపు నీకో కొత్త స్నేహితుడు పరిచయం కాబోతున్నాడని
తెలిసినప్పుడు
నాకు గొప్ప దుఃఖమే కలిగింది
కొంత నీ గురించీ మరికొంత తన గురించీ
తను నిన్ను తీసుకెళుతున్నాడో
నువ్వు తనతో వెళుతున్నావో
నాకర్థం కాలేదు
యెందుకంటే అప్పటికే నీటిమూటలు నా కళ్లనిండా నిండిపోయాయి
ఆ రాత్రి మేడ మీద కొన్ని కబుర్లు చెప్పుకున్నాం
ప్రతి వొక్కరికీ వొక స్నేహం తప్పదనీ
తను కలుపుకునే స్థితి నిశ్చితమనీ
తెలిసే వుంటుంది
రెక్కల పక్షి యేర్పడ్డ కొత్త రెక్కలతో యెగరడం
ఆకాశం పోసిన నీళ్లతో నది నడవడం
నీటివల్లో తడిజీవాలు చేరడం యిలా చాలానే చూశాం
వెళ్లొద్దనీ
వెళ్లక తప్పదనీ
నీకూ నాకూ
తెలుస్తూనే వుంది

# జూన్ పన్నెండు

ఆ రోజులు మొత్తంగా బాగుండేవి
కురిసే వర్షమూ మనదే
తడిసే పున్నాగాలు మనవే
వానకి రాలిన పున్నాగ పూలను గుత్తులుగా యేరుకుని బూరల్చేసుకు
వూదేసిన సంతోషమూ అదే
కట్టిన మట్టి గూళ్లు, బొమ్మలేసిన స్కూలుగోడలూ
పేర్లు చెక్కేసుకుర్చున్న బల్లలూ
మళ్లా యెప్పుడో కొన్నాళ్లకి చూసుకుని మురిసిపోయిన జ్ఞాపకాలూ
బలపాలిరక్కొట్టుకుని చాటుగా తినేసిన క్షణాలూ
నిస్స్వార్థపు నేస్తాలూ కళ్లెగరేసి కొట్టుకున్న మైదానమూ
గడ్డిపోచల మధ్యన పడి దొర్లేసిన రోజులూ
యెక్కడో అక్కడ యిష్టంగా ఆడేసుకున్న ఆటలూ
నిజంగా బాగుండేవి బిగ్గరగా అరిచేసిన అన్ కార్పొరేట్ రోజులు
నట్రాజ్ పెన్సిళ్లతో క్లాసు పుస్తకాల్లో కెలికేసిన ఆలోచనల్లేని
ఆబ్‌స్ట్రాక్ట్ బొమ్మలూ
యేవో నాలుగక్షరాలు నేర్చేసుకుని మురిసిపోయిన మనసులూ మనవి
ఆడుతూ పాడుతూ వొకళ్లలో యింకొకళ్లం కురిసిపోయిన
వెన్నల పిట్టలం
తేలిక నెమళ్లమే అందరం, బాధలు లేని భరోసాలము

# నువ్వేనా

ఓ క్షణం ఆగి చూడు
ఇక్కడేంటి ఇవి ?
నీ ఆనవాళ్లేనా
ఇలా నువ్విప్పుడు ప్రకృతిలో మరణించడం కొత్తగా వుంది
రాత్రుళ్లను కౌగిలించుకునే నీ ఆ చేతులేవి
యే మూలన పారేసుకున్నావు
చూడోసారి సరిగ్గా ఇక్కడే ఎక్కడో వదిలి ఉంటావు
ఇవన్నీ నీకేం కొత్త కాదుగా!
శవాల గుట్టలూ
దుమ్ము పట్టిన సమాధులూ
వాటి కింద నువ్వు
ఒక సుఖం అనుభవిస్తూ
మోసి తెగిన భుజాలు
ఇప్పుడు తెగుతూ మోస్తున్న నీ ఆలోచనలూ
ఆ పక్కగా గమనించావా ?
నీలాగే ఇంకో నువ్వు
ముందుకీ వెనక్కీ కళ్ల చిహ్నాలు
ఇవి కూడా నువ్వేనా
ప్చ్ అసలేంటిది అచ్చు ఇలా ఎలా ఉన్నావు

# మన బొమ్మ

ఎప్పుడోసారి అలా నడిచి వెళతాం
బాహ్య ప్రపంచంలోకి
తలో దిక్కులో తల దాచుకుంటూ ప్రయాణిస్తాం
వీస్తున్న గాలి ఒక్కసారిగా స్తంబించి మన కిటికీ రెక్కల పై అభ్యంగన
వర్ణంగా మారుతుంది
నుదురుపై పై చేతివేళ్లు నిమరడం కొత్తపువ్వులా అనిపిస్తుంది
రాత్రి అలా ఉయ్యాల బల్ల మీద వదిలేసిన సగం రంగుల బ్రష్ అలా
ఊగుతూ తన నీడన ఇంకొన్ని చిత్రలనల్లె ప్రయత్నం
రెండింటికో మూడింటికో ఓసారి నీళ్లకోసం లేచినప్పుడు మసకేసిన
నీ కళ్లలో
పుసులు పుసులుగా మెరుస్తున్న మల్లెల నక్షత్రాలను చూస్తానా
ఇక నాకు నిద్రే పట్టదు
ఏమైంది అని అడగడం
తలుపుకానుకుని కొన్ని నవ్వులు మళ్లా పూయడం
కాసేపలా ఇంటి ముందర అల్లుకున్న నల్లపిచ్చుక గూటిని తెరిపారా
చూస్తూ ఉంటాం
ఇక అప్పుడు అక్కడ మనకోసమే కాచుక్కూచున్న కొన్ని ప్రాణాలు
అమాంతం వచ్చి వాలిపోతాయి నీ వొళ్లోనో నా వొళ్లోనో
నాలుకతో బొమ్మలేయడం వాటికి బాగా తెలుసు

# సముద్రం

స ముద్రమంటే నీకెందుకంత యిష్టం?
తనలో యేదీ దాచుకోదూ
తనలో యేదీ దాచనివ్వదనేనా
ఆ భీమిలి మట్టిలో కాళ్లీడ్చుకుంటూ వెళతావు
అక్కడ సగం విరిగిన జలకన్యల విగ్రహాలనో లేక వాటి నగ్నత్వాన్నో
చూసి ఇష్టపడతావు
తీరం వెంబడి యెవరో పోసెళ్లి పోయినట్టు పరచుకున్న
యిసుకనూ నెత్తిమీద పోసుకుని నవ్వుతావు కాసేపలా
చీకటిపడేదాకా ఆ యెర్రెర్రని మట్టిదిబ్బల్లోనో
సరుగుడు చెట్ల దగ్గరో గడుపుతావు
కొంత ఫిలాసఫీ, మరికొంత నీ అస్తిత్వం గురించీ మాట్లాడతావు
నీలో నువ్వే
మట్టిలో యేదో ఆశిస్తున్న ప్రకాశబైరవుడినీ
కళ్లతో ప్రేమించడం జరుగుతుంది
కొంత తాత్వికతేదో తట్టినట్టు రాసుకుంటావు వున్న పళంగా
కలలకూ అలలకూ పెద్ద తేడా యేమీ లేదు
కలలు వూహ అలలు ప్రస్తుతం అంతే
తేడా నీకే తెలుసంటూ వో నిట్టూర్పు వదిలి వూరుకుంటావు
తెచ్చుకున్న పుస్తకాలూ అయిపోతాయి

# దగ్ధత

వొక ఆర్ద్రతలో నుండో
వొక దుఃఖంలో నుండో
బయటకు రాలేనప్పుడు నువ్వు నాకోసం
రాలే తపోవనంలా అనిపిస్తావు
కవిత్వం కోసమో
పిడికెడు అక్షరాల కోసమో నా కళ్లు నిరభ్యంతరంగా
వర్షించడం నువ్వు చాలాసార్లే చూసి వుంటావు
వెలిసిన వానకు తడిసిన కొమ్మలు సంతోషంలోనే కురిసాయని
యెలా అనుకుంటాం/వో గుప్పెడు హృదయారోహణ చేయలేని
అనిశ్చల సున్నిత స్పందనలే అయ్యివుండవచ్చు గూడా
ఆ చూరు కింద నిలుచుని నా మాటల కోసం యెవరూ యెదురు
చూడనూ లేదు
నాతో కలిసి తాగే గుక్కెడు కాఫీ కోసమూ నువ్వు అడగవు
అలా యెంతో ప్రేమనో బాధనో యెప్పుడూ మోస్తూ తిరుగుతావు
నదిలో ముక్కలుముక్కలుగా విరిగిన రాళ్ల నొప్పీ
రెక్కలు చిట్లిన చేపపిల్ల వేదనా నాకు తెలుసు
వానపాముల వేర్పాటువాదనా తెలుసు
బొడ్డుతాడు పచ్చి యేడుపూ యెలా మర్చిపోనూ
యిన్ని వేదనలూ యిన్ని దుఃఖాలూ

# Synchronise

ఆ రోజు జరిగిన సంభాషణ మర్చిపోనిదే
కలలూ కాస్త మట్టి యింకా వో తడికుండ...
కొనసాగింపు కష్టమే జ్ఞాపకాల్లో...
తను
యేంటి యీ క్షణం యిలా ?
నేను
రాసాను వొకటి
చూస్తావా...
తను
హ్మ్ చూపించు నీ వెర్రక్షరాలని
చూడు అయితే
సప్తయోని కూటమి
సరళరేఖల్లా చీలి
నిన్నూ నన్నూ కన్నది
జిగట ముఖమేసుకుని
నవ్వుతూ వస్తాం
శిస్నం పెదవులు మూసుకుపోతాయి
కాసేపటికి

# నిశ్శబ్దం

నీ నిశ్శబ్దంలో నుండి నేను రావాలి
వొక రాత్రిలా వొక పగటిలా
నిన్ను నింపుకుంటూ
నన్ను చేర్చుకుంటూ
ప్రపంచమంతా వెలేసినా నువ్వు నన్ను
పొదువుకుంటావన్న ఆశే నన్ను బతికిస్తూ వుంది యింకా
నేను నీకోసం యే మాటలూ రాయనవసరంలేదు
నువ్వు నాకోసం యే ప్రేమనూ చెప్పనవసరంలేదు
అలా మిగిలిపోతాం అంతే
నిలువెల్లా వొకరిలో మరొకరం తడుస్తూ
యెందుకంటే నాకు ప్రేమను వ్యక్తపరచడం అస్సలే రాదు
నీకు ప్రేమను అడగడం సంపూర్తిగా తెలియదు
కళ్లు లెక్కలేసుకుంటాయి నీవీ నావీనూ
అవి యే కలల్నో యిలా పారబోసి వెళ్లుండకపోతే
నువ్వూ నేనూ యెలా కలిసే వాళ్లం
సంద్రం చిమ్మిన ప్రతి కెరటంలో
అడవి కన్న ప్రతీ వర్షంలో మనం వున్నాం
అవును !
నువ్వో అడవి
నేనో శూన్యం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tadeka**

* * *